


# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 16-10-2025 పేజీలు : 6


- టెండర్లు పూర్తి చేసిన అధికారులు
- మళ్లీ పాత కాంట్రాక్టర్‌కే అప్పగింత
- ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే 12 పైసలు అధికం



# చేపల పిల్లల పంపిణీకి.. రంగం సిద్ధం

వరంగల్, అక్టోబరు 15 మత్స్యకారుల ఉపాధికి దోహదపడుతున్న ఉచిత చేపపిల్ల పంపిణీకి అధికారులు రం గం సిద్ధం చేశారు. ఇద్దరు కాంట్రాక్టర్‌లలో ఒకరు వెనకడుగు వేశారు. టెండర్ వేసే సమయంలో ఆయన ధర ఎక్కువగా ఉండ టంతో పాత కాంట్రాక్టర్‌కే మళ్లీ అప్పగించారు. ఇది ఆయనకు వరుగా నాల్గోసారి దక్కింది. ప్రభుత్వం 35-40 ఎంఎం చేపపిల్ల ధరను రూ.0.66పైసలు నిర్ణయించగా కాంట్రాక్టర్ రూ.0.68 పైసలకు నెగోషియేషన్ చేసుకున్నారు. అదేవిధంగా 80-100 ఎంఎం చేపపిల్ల ప్రభుత్వం ధర రూ.1.66 పైసలకు నిర్ణయించగా కాంట్రాక్టర్ రూ. 1.78పైసలకు దక్కించుకున్నా రు. తప్పని పరిస్థితిలో అధికారులు నెగోషియేషన్ చే శారు. మరో మూడు రో జులలో చేపపిల్లలు చెరువులకు చేరునున్నాయి. చేపపిల్లల పంపిణీ ప్రతీ ఏటా ఆలస్యంగానే జరుగుతుండగా ఈ ఏడాది మరింత ఆలస్యం అయ్యింది. దీంతో చేపలు ఎదగ డం లేదు. చెరువులలో వదిలే చేప పిల్లల సైజు ఎక్కువగా 35-40ఎంఎం పొడవు ఉం టాయి ఇవి ఎదగడానికి ఆరు నెలల సమ యం పడుతుంది. ఆలోపు చెరువులలో నీటి మట్టం తగ్గిపోతుంది. దానికి తోడు చలికాలం ప్రారంభం కావడంతో చేప ఎదుగుదల తక్కువగా ఉంటుందని మత్స్యకారులు వాపోతున్నారు.



## పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

- ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం
- ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ ను శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని,ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

మిగతా 6లో...

## పేకాటపై ఉక్కుపాదం..



3 లో..

# పేకాటపై ఉక్కుపాదం..భూపాలపల్లి టాస్క్ ఫోర్స్

**మలహర్, ప్రజా జ్యోతి ,అక్టోబర్ 15:** పేకాట దాడిలో 10 మందిని అరెస్ట్ చేసి, రూ. 50,500/- నగదు, 10 మొబైల్ ఫోన్లు, 52 ప్లేయింగ్ కార్డులు, ఒక ద్విచక్ర వాహనం మరియు ఒక షిఫ్ట్ డిజైర్ కారు స్వాధీనం.భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే, ఐపీఎస్ ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ గారి బృందంతో కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడిచర్ల అటవీ ప్రాంతంలో దాడిని నిర్వహించడం జరిగింది.నమ్మదగిన సమాచారం ఆధారంగా జరిగిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ. 50,500/- నగదు, 10 మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, ఒక షిఫ్ట్ డిజైర్ కారు, మరియు 52 ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు.తదుపరి చట్టపరమైన చర్యల కోసం నిందితులు మరియు స్వాధీనం చేసుకున్న వస్తువులు కొయ్యూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే, ఐపీఎస్ మాట్లాడుతూ,"జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు. పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన అనేక కుటుంబాలు ఆర్థికంగా,



సామాజికంగా దెబ్బతింటున్నాయి. ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో చెడు మార్గాలను ఎంచుకోవడం ఆందోళనకరం. కష్టపడి సంపాదించినదే నిలుస్తుంది. ప్రజలు ఇలాంటి సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలి" కోరారు.

# రోడ్లపై వెదజల్లుతున్న దుర్గంధం

**- అధ్వానంగా పారిశుధ్యం**

**-పట్టించుకోని అధికారులు నిర్లక్ష్యం**

**రఘునాథపల్లి,అక్టోబర్15(ప్రజాజ్యోతి):**రఘునాథపల్లిగ్రామపంచాయతీలో పారిశుధ్యం కరువైంది. కొన్ని నెలలుగా



డ్రైనేజీ క్లీన్ చేయకపోవడంతో మురుగు నీరంతా రోడ్లపై పారుతుంది. ఊరు గొప్ప పేరు దిబ్బ అన్న చందంగా అధికారుల పనితీరు కనిపిస్తుంది. ఫలితంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్లపై మురుగునీరు పారడంతో రోగాలను వెదజల్లుతున్నాయి. పంచాయతీలో పెద్ద ఎత్తున పరిశుద్ధ కార్మికులు ఉన్నప్పటికీ ఈ మోరిని పట్టించుకున్న దాఖలాలు లేవు, కేవలం ప్రధాన వీధుల పైన మాత్రమే దృష్టి మళ్లించిన పారిశుధ్య కార్మికులు,పంచాయతీ అధికారులు గ్రామంలోని పలు వాడల్లో దృష్టి సారించకపోవడంతో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. పంచాయతీలోని నాలుగో వార్డులో గత కొంతకాలంగా మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది. ఇదే పరిస్థితి కొనసాగినట్లయితే ప్రజలు దవఖాన బాట పట్టాల్సిందే. దీనికి తోడు ఇటీవల ఓ కాంట్రాక్టర్ నిర్మించిన డ్రైనేజీ కూలిపోవడంతో కూడా మరి కొంత ఇబ్బంది కలుగుతుంది. ప్రభుత్వం పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి రోగాలు ప్రబలకుండా చూడాలని అధికారులను ఆదేశిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు ఆ దిశగా కృషి చేయకపోవడం బాధాకరం. ఇప్పటికైనా అధికారులు తక్షణమే దృష్టి సారించి డ్రైనేజీలను క్లీన్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**-ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**జనగామ (కొడకండ్ల) అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం కొడకండ్ల మండలంలోని కొడకండ్ల, రామవరం గ్రామాల్లో ఇందిరా కాంతి పథకం (ఐ కె పి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. రైతులు పండించిన పంటను పరిశీలించి, కొనుగోలు కేంద్రాల సదుపాయాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని, వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలని, రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలని, ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాలు, తేమ శాతం కొలిచే పరికరాలు సక్రమంగా పనిచేయాలని, చెల్లింపులు సమయానికి జరగాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే



కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయి. రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలం, అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాయి, ఏఎంసి డైరెక్టర్లు, డిఆర్డీఓ పిడి వసంత, తహసిల్దార్ కోలా చంద్రమోహన్, వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్ రెడ్డి, అధికారులు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**- వరంగల్ జిల్లా సమన్వయ అధికారి పి అపర్ణ**




**పర్వతగిరి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):**వరంగల్ జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేయుటకు దరఖాస్తులు కోరబడుతున్నాయి. ఇప్పటికే ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులలో మెరిట్ జాబితాలో ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అడ్మిషన్ పొందదలచిన అభ్యర్థులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ లను జతచేసిన అప్లికేషన్ లను 18-10-2025 శని వారం సాయంత్రం 4:00 గంటల లోపు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల, పర్వతగిరి వద్ద సమర్పించగలరు.ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులకు సీట్లు మెరిట్ ఆధారంగా కేటాయించబడతాయి. ఇంకా మిగిలిన సీట్లు పరీక్ష రాయకపోయిన అభ్యర్థులకు లాటరీ విధానంలో కేటాయించబడతాయి. ఎస్ సి అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వరంగల్ జిల్లా సమన్వయ అధికారి పి అపర్ణ తెలిపారు.

# పోలీసుల చేతికి చిక్కిన బ్యాటరీ దొంగల ముఠా



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** నర్సంపేట, ఖానాపురం, చెన్నారావుపేట సహ పలు మండలాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు దొంగలను పోలీసులు పథకం ప్రకారం పట్టుకున్నారు.వరుసగా జరుగుతున్న బ్యాటరీ దొంగతనాలకు నర్సంపేట పోలీసులు చెక్ పెట్టారు. ఏసీపీ రవీందర్ రెడ్డి దీనికి సంబంధించి పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు.పాలకుర్తికి చెందిన గుంజే సంపత్, ప్రశాంత్, జఫర్ ఘడ్ కి చెందిన గండికోట మహేష్, బోసు సాంబరాజు అనే నలుగురు వ్యక్తులు గ్రూప్ గా ఏర్పడ్డారు.సులువుగా డబ్బులు సంపాదించాలన్న లక్ష్యంతో రాత్రిళ్ళు సోలార్ లైట్లలో గల బ్యాటరీలు దొంగతనం చేయాలని పథకం వేశారు. దీనికి తగ్గట్టుగా ఓ ఆటోను కిరాయికి మాట్లాడుకుని దొంగతనాలకు పాల్పడ్డారు. గత మూడు నెలలుగా నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి, దాసరిపల్లి, బాంజీపేట, రాజేశ్వర రావుపల్లి, ఇటుకాలపల్లి,ఆకులతండా, భోజ్యా నాయక్ తండా, మాదన్నపేట, నాగుర్లపల్లి, మహేశ్వరం గ్రామాలో బ్యాటరీలను దొంగతనం చేశారు. వీటితో పాటుగా ఖానాపురం మండలం లోని దబ్బీర్ పేట స్కూల్ లో, చెన్నారావుపేటలో సైతం వీళ్ళు దొంగతనం చేసినట్లు ఏసీపీ తెలిపారు. నిందితుల నుంచి 38 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు.వాటి విలువ రెండు లక్షల 25 వేలు ఉంటాయని తెలిపారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో మెరిసిన జనగామ జిల్లా మైనార్టీ విద్యార్థి

**అభినందించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** ఇటీవల మహబూబాబాద్ జిల్లా కొమ్ములవంచలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 69వ ఎస్.జి.ఎఫ్.ఐ. పోటీలలో టిఎంఆర్ఐఈఎస్ జూనియర్ కళాశాల బాలుర-1 ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి బి.కార్తీక్ బంగారు పథకాన్ని సంపాదించినందుకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ విద్యార్థి కి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేసారు. క్రీడలు శరీర మానసికోల్లాసానికి ఎంతగానో తోడ్పడుతాయని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థి కార్తిక్ తో పాటు కళాశాల పి.డి. జె. రాజును కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎం డబ్ల్యుఓ డా. బి. విక్రంకుమార్, ప్రిన్సిపాల్ పి.అనిల్ బాబు పాల్గొన్నారు.

# మావోయిస్టు అగ్రనేత తక్కళ్లపల్లి వాసుదేవరావు లొంగుబాటు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామం నుండి నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితుడైన తక్కళ్లపల్లి వాసుదేవరావు అజ్ఞాతంలోకి వెళ్లారు. కాగా వాసుదేవరావు పోలీసుల ఎదుట లొంగిపోనున్నట్లు సమాచారం.కాగా తక్కళ్లపల్లి వాసుదేవరావుతొలుతకాకతీయవర్సిటీ సీపీఐ(ఎంఎల్)పీపుల్స్‌వార్ అనుబంధ రాడికల్ స్టూడెంట్ యూనియన్‌కు నాయకత్వం వహించారు.వాసుదేవరావు ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హన్మకొండ మండలం కాజీపేటలో ఉన్న ఫాతిమా స్కూల్‌లో సెకండరీ స్కూల్ విద్యను అభ్యసించారు.కాకతీయ యూనివర్సిటీలో డిగ్రీ



చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్‌కు (ఆర్ఎస్ యు)నాయకత్వం వహిస్తూ ఆతర్వాత ఏర్పడిన పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులో అజ్ఞాతంలోకి వెళ్లారు.ప్రస్తుతం వాసుదేవ రావు వయసు 60ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లో 38ఏళ్ల క్రితమే తక్కళ్లపల్లి వాసుదేవరావుపై క్రైమ్ రిపోర్టు నమోదైంది.తండ్రి భిక్షపతిరావు అనారోగ్య సమస్యలతో కొన్నేళ్ల క్రితం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.హన్మకొండ గోపాల్ పూర్‌లో నివాసం ఉంటున్న సోదరుడు సహదేవరావు దగ్గర తల్లి సరోజన ఉంటుందని గ్రామస్థులు తెలిపారు.వాసుదేవరావు అలియాస్ ఆశన్నను తామెప్పుడూ చూడలేదని గ్రామస్తులు తెలిపారు.

# అక్టోబర్ 18న జరగబోయే బంద్‌కు పిలుపునిచ్చిన బీసీ నాయకులు

**జనగామ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** అక్టోబర్ 18న జరగబోయే బంద్‌కు బీసీ నాయకులు పిలుపునిచ్చారు. జనగాం జిల్లాలో బుధవారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా నిర్వహించారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42% రిజర్వేషన్‌పై హైకోర్టు విధించిన స్టేను తీవ్రంగా ఖండిస్తూ, వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఏకగ్రీవంగా పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా జాయ మల్లేష్ (కురుమ), పండుగ హరీష్ ముదిరాజ్ నేతృత్వం వహించారు. ఈ సమావేశానికి బీసీ జేఏసీ కన్వీనర్‌గా సేవెల్లి సంపత్ (కురుమ)ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. సేవెల్లి సంపత్ మాట్లాడుతూ, రాబోయే అక్టోబర్18న జరగబోయే బీసీ బంద్‌కు అన్ని వ్యాపార సంస్థలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, అదేవిధంగా విద్యా సంస్థలు పూర్తిస్థాయిలో మూసివేయాలని కోరారు. బీసీల హక్కులను కాపాడుకునే దిశగా రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమం కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రముఖ బీసీ జేఏసీ నాయకులు దూడల సిద్దయ్య గౌడ్, డాక్టర్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్,సాదిక్ హలీ, మంగంపల్లి రాజు, ప్రశాంత్ యాదవ్, మరియు బీసీ సంక్షేమ సంఘం జేఏసీ నాయకుడు పండుగ హరీష్ ముదిరాజ్ మాట్లాడారు. హైకోర్టు స్టేను తక్షణమే రద్దు చేయాలని, బీసీలకు



తగిన న్యాయం జరగాలని నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ పిలుపునిచ్చిన అక్టోబర్ 18 బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, జనగాం జిల్లాలో కూడా బంద్‌ను విజయవంతంగా అమలు చేయాలని సమావేశం నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చిక్కుడు బాలయ్య ముదిరాజ్ (రాష్ట్ర కార్మిక శాఖ అధ్యక్షులు), రామేశ్వర్ చారి, చౌదర్పల్లి చంద్రశేఖర్, ధర్మపురి శ్రీనివాస్, పిట్టల రజనీకాంత్, బోళ్ల రాజ్ కుమార్, నీల సాంబరాజు, మారబోయిన శ్రీనివాస్ ఎన్ మహేందర్, సత్యం శ్రీనివాస్, శైలేంద్ర శ్రీనివాస్, కే. రాజు, చంద్రమౌళి, ఎం. సత్తయ్య, శ్రీనివాస్ నరసింహులు, సమ్మయ్య యాదవ్, కే. అవినాష్, మదన్, చింతకింది మల్లేష్, బోళ్ల సంపత్ యాదవ్, పూర్ణచందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాక్ పోలింగ్ తో విద్యార్థుల్లో రాజకీయ స్పృహ

**- పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ -విద్యార్థులకు ఎన్నికల పై అవగాహన**

**- గణపురం ఉన్నత పాఠశాలలో ఆకట్టుకున్న 'మాక్ పోలింగ్'**




**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 15:** మాక్ పోలింగ్ తో విద్యార్థుల్లో రాజకీయ స్పృహ పెంపొందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ అన్నారు గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన 'మాక్ పోలింగ్' కార్యక్రమం విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ పై అవగాహన కలిగింది.సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు హేమలత, దేవేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం, నిజమైన ఎన్నికల ప్రక్రియను అనుకరిస్తూ ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు వివిధ పదవుల కోసం నామినేషన్లు దాఖలు చేయగా, వీరిలో ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈ ముగ్గురు విద్యార్థులకు ఎన్నికల గుర్తులు కేటాయించి, పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులంతా ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఓటింగ్ ప్రక్రియ, బ్యాలెట్ విధానం, ఓటరు హక్కులు, గోప్యత, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై విద్యార్థులకు వివరణాత్మక అవగాహన కల్పించారు. విద్యార్థులు ఓటర్లు, పోలింగ్ అధికారులు, ఎన్నికల ఏజెంట్ల పాత్రలను పోషిస్తూ, ఎన్నికల వాతావరణాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం దేసు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థులలో రాజకీయ స్పృహను, బాధ్యతాయుత ఓటింగ్ పట్ల ఆసక్తిని పెంచుతాయని, భవిష్యత్‌లో బాధ్యతాయుత ఓటర్లుగా మారేందుకు ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని అవగాహన పెంపొందుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, దిల్ షాద్, పీడీ సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.




# గురుకుల పాఠశాలల్లో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి గాను మిగిలిన సీట్లను (బాలురు-5,9 తరగతుల లో, బాలికలు-5,6,7,9 తరగతులలో) భర్తీ కొరకు దరఖాస్తులను కోరుతున్నట్లు జనగామ జిల్లా సమన్వయాధికారి పి. శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 5వ తరగతిలో ప్రవేశం కొరకు కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ వి టీజిసెట్ -2025 రాసిన వారితో పాటు రాయనివారు కూడా అర్హులుగా పేర్కొన్నారు. 6వ తరగతి నుండి 9వ తరగతులలో ప్రవేశం కొరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బ్యాక్లాగ్ వేకెన్సీ ఎగ్జామ్ బిఎల్ వి సెట్ -2025 రాసిన వారితో పాటు రాయని వారు కూడా అర్హులన్నారు. కావలసిన సర్టిఫికెట్స్ ఎంట్రన్స్ రాసిన ఎగ్జామ్ హాల్ టికెట్ (పరీక్ష రాసిన వారు) ర్యాంక్ కార్డ్ (పరీక్ష రాసిన వారు) కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు (పరీక్ష రాసిన వారు, రాయని వారు అందరూ తీసుకురావలెను) తీసుకురావలెనని ఆసక్తి గల విద్యార్థులు ఈనెల అక్టోబర్ 16, 17 తేదీలలో సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తును టీజీఎస్ డబ్ల్యు ఆర్ఎస్/ జెసి బాయ్స్ జనగాం నందు సమర్పించవలెనని, సీట్ల కేటాయింపు పరీక్ష రాసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని, పరీక్ష రాసిన వారు అందుబాటులో లేకపోతే, పరీక్ష రాయని వారికి కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

# కోటగుళ్ల లో వరల్డ్ హెరిటేజ్‌వాలంటీర్స్ సందడి

**-పదిరోజుల శిక్షణలో భాగంగా ఆలయ సందర్శన**




**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 15:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను బుధవారం వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2025 10 రోజుల శిక్షణలో భాగంగా సందర్శించారు.దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఇరాన్ దేశం నుండి శిక్షణ నిమిత్తం రామప్ప లో జరుగుతున్న వరల్డ్ హెరిటేజ్ వాలంటీస్ క్యాంపు కి వచ్చిన శిక్షణ విద్యార్థిని విద్యార్థులు శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా గణపురం కోటగుళ్లను సందర్శించారు. డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ వారికి దేవాలయాల చరిత్రను వాటి ప్రాముఖ్యతను వివరించారు. అలాగే కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు గ టెక్నికల్ గా గణపురం దేవాలయం ఆర్కిటెక్చర్ ను వివరించారు. వారి వెంట కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ శ్రీధర్ రావు కోఆర్డినేటర్ వరల్డ్ హెరిటేజ్ క్యాంప్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో మెరిసిన జనగామ జిల్లా మైనార్టీ విద్యార్థి

**అభినందించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** ఇటీవల మహబూబాబాద్ జిల్లా కొమ్ములవంచలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 69వ ఎస్.జి.ఎఫ్.ఐ. పోటీలలో టిఎంఆర్ఐఈఎస్ జూనియర్ కళాశాల బాలుర-1 ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి బి.కార్తీక్ బంగారు పథకాన్ని సంపాదించినందుకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ విద్యార్థి కి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేసారు. క్రీడలు శరీర మానసికోల్లాసానికి ఎంతగానో తోడ్పడు తాయని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థి కార్తిక్ తో పాటు కళాశాల పి.డి. జె. రాజును కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎం డబ్ల్యుఓ డా.బి. విక్రంకుమార్, ప్రిన్సిపాల్ పి.అనిల్ బాబు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీలామీద జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన

### గణపురం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావు

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 15:** భారతీయ జనాతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి చందుపట్ల కీర్తిరెడ్డి,జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిశిదర్ రెడ్డి ఆదేశానుసరం జయశంకర్ జిల్లా లోని ఇసుక క్వారీల వద్ద ఇసుక లోడింగ్ కీ వెల్లిన లారీలా దగ్గర అదనముగా డబ్బులు వసూలు చేస్తున్నారు టి ఎమ్ డి సి వారు 14 టైర్ల లారీ కీ 32 టన్నులకు డబ్బులు తీసుకోని లోడింగ్ దగ్గర మాత్రం 30 టన్నులు మాత్రమే ఇసుక నింపుతున్నారు దీని వలన నేరుగా వినియోగ దారుని మీద సుమారుగా ఒక్క లారీ కీ పది వేళ రూపాయలు అధిక భారం పడుతుంది అలాగే గత ప్రభుత్వం జయశంకర్ జిల్లా ను స్థానిక జిల్లాగా గుర్తించి మధ్యాహ్నం మూడు గంటల సమయంలో స్పెషల్ అలాట్మెంట్ చేసేది కానీ ఇప్పటి ప్రభుత్వం స్థానికతను తుంగలో తొక్కి స్థానిక వినియోగదారుల మీద స్థానిక లారీ ఓనర్ల మీద ఉక్కు పాదం మోపుతుంది కావున పై అంశాలపై టీజీఎండిసి ఎండీ తో చర్చించి వినియోగదారులపై అధిక భారం పడకుండా చర్యలు తీసుకోవాలి అని స్థానిక జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వినతిపత్రం మీద సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తక్షణమే చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ను ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా కోశాధికారి ఎర్రబెల్లి భాస్కర్ రావు దుగ్గిశెట్టి పున్నంచందర్ డాకూరి కృష్ణ రెడ్డి వడ్డెమ్ రాజశేఖర్ రేపాక సంతోష్ తదితరులు వున్నారు.



# పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

**- ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం**

**- ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ ను శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని,ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడీ సెంటర్ సమీపంలో రూ.ఒక కోటి 50 లక్షల రూపాయల నిధులతో ముస్లీం కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులకు మంత్రి సీతక్క,అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జీ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ప్రతిపేదవాడికి ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది అని సీతక్క అన్నారు.పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని పేదల కోసం నిరంతరం పనిచేస్తుందని మంత్రి అన్నారు.ముస్లిం మైనార్టీల కోసం గతంలో ఖబ్రస్తాన్ లకు ప్రహరీ గోడలను నిధులు ఇచ్చామని మంత్రి అన్నారు. ఇందిరమ్మ మొదటి విడతలో ఏటూరునాగారం మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు 140 ఇండ్లు మంజూరుచేస్తామని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరి చేస్తామని మంత్రి అన్నారు.ఈ సందర్భంగా ఏటూరునాగారం జామ మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ పాషా మాట్లాడుతూ..ముస్లిం మైనారిటీలకు కమ్యూనిటీ హాల్ ను మంజూరు చేసినందుకు మంత్రికి ముస్లిం సోదరుల తరుపున మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జమా మసీదు కమిటి ప్రధాన కార్యదర్శి ఆరిఫ్,కోశాధికారి సుజావత్ సర్కార్,సులేమాన్,గియా, అక్బర్,అబ్దుల్ రావుఫ్, వాజిద్,చాంద్,ఖలీల్,గౌస్, షరీఫ్ ఖాన్,సలీం,గని,ఖాజా, ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు,కమిటిసభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# దొంతి కాంతమ్మ నివాళులర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు

**నర్సంపేట/ప్రజాజ్యోతిః** నర్సంపేట శాసనసభ్యులుదొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి కీర్తిశేషులు దొంతి కాంతమ్మ గత 12 రోజుల క్రితం స్వర్గస్తులైనందున నేడు హనుమకొండలోని పిజిఆర్ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన పెద్దకర్మ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ని వారి సోదరులను ముఖ్యమంత్రివర్యులు పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం శాసనసభ్యులు దొంతి మరియు సోదరులతో కలిసి సహపక్త భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,దానసరి అనసూయ సీతక్క,పున్నం ప్రభాకర్ గౌడ్,ప్రభుత్వ సలహాలు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి,కోమటిరెడ్డివెంకటరెడ్డి,వివేక్ వెంకటస్వామి,ప్రభుత్వ



విప్ బీర్ల అయిలయ్య,డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్, ఎంపీ బలరాం నాయక్ ,కడియం కావ్య,ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్రెడ్డి, యశస్విని రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కడియం శ్రీహరి,కె ఆర్ నాగరాజు,మేయర్ గుండు సుధారాణి,కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి,ప్రముఖ న్యాయవాది మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం



**జనగామ (కొడకండ్ల) అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** సిపిఆర్ పై మండల వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక టీజిఆర్ఎస్ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండెపోటుకు గురైన వ్యక్తిని సిపిఆర్ ద్వారా ఎలా రక్షించాలో క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీ నరసింహారావు, ఎంపీడీవో శేషాద్రి సూరి, టి జి ఆర్ ఎస్ ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్, వైద్య సిబ్బంది, జి పి సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటల నమోదు మార్పులు

# ఈనెల 25లోపు చేపించుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి శైలజ**



**వెంకటాపూర్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండల రైతు సోదరులు 2025 - 26 సంవత్సరానికి ఖరీఫ్ సీజన్ కుసంబంధించిన పంటల నమోదు వివరాలను సంబంధిత క్లస్టర్ ఏఈఓలు రైతుల వివరాలను నమోదు చేయడం జరిగిందని వెంకటాపూర్ మండల వ్యవసాయ అధికారి శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల యొక్క వివరాలను ఆయా విలేజ్ గ్రూపులలో, గ్రామ పంచాయతీలలో ప్రదర్శించడం జరుగుతుందని,ఒకవేళ ఎవరైనా రైతులు వారి యొక్క పంట వివరాలు తప్పుగా నమోదు అయినచో ఈనెల 25 తేదీలోపు సంబంధిత క్లస్టర్ ఏఈఓలను సంప్రదించాలని సూచించారు. రైతుల పంట నమోదు వివరాలు సరిగా లేనిచో వరి ధాన్యం అమ్మే సమయంలో, పత్తిపంట అమ్మే సమయంలో ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తుందని,అలా ఇబ్బంది పడకుండా ఏమైనా మార్పులు చేర్పులు ఉన్నచో ఏఈఓలను కలిసి మార్పులు చేర్పులు చేపించుకోవాలని కోరారు.అదేవిధంగా పోడు భూములు,కౌలు భూములు చేసిన రైతులు కూడా వారి యొక్క వివరాలను సంబంధిత క్లస్టర్ ఏఈఓను సంప్రదించి సరిగా వివరాలు నమోదు చేపించుకోవాలని సూచించారు.

## ఆంటీ నార్కోటిక్ డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**వెంకటాపూర్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలోని మైనార్టీ గర్ల్స్ జూనియర్ కాలేజీలో వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో బుధవారం ఆంటీ నార్కోటిక్ డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ములుగు సిఐ దారం సురేష్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ములుగు సిఐ దారం సురేష్ మాట్లాడుతూ..పాఠశాల, కళాశాల పిల్లలంతా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు.డ్రగ్స్ చాపకింద నీరులా అన్ని ప్రదేశాల్లోకి ప్రవేశిస్తుందని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. కొంత మంది కావాలని డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని అన్నారు. విద్యార్థులు చదువులో బాగా రాణించి సమాజంలో ఉన్నత ఉద్యోగాలు చేస్తూ వారి తల్లిదండ్రులకు మంచి పేర్లు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్,కోఆర్డినేటర్ శ్రీనివాస్,మైనార్టీ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థునులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన విష్ణుదాసు వంశీధర్ రావు

**-రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం-విష్ణు దాసు వంశీధర్ రావు వెల్లడి**

**కమలాపూర్ అక్టోబర్ 15 ప్రజాజ్యోతి:** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,ఎక్స్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ విష్ణు దాసు వంశీధరావు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా విష్ణుదాసు వంశీధర్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన సాగిస్తున్నారని,రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సందర్భంగా తన అభిమానాన్ని చాటుకున్నానని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిజెఐ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి దేశంపై చేసినదే

**-ఈనెల 17న ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి విజయవంతం చేయండి: ఎమ్మార్పీఎస్**

**-రాకేష్ కిషోర్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి**

**-ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ శనిగరపు రవీందర్**

**కమలాపూర్ అక్టోబర్ 15 ప్రజాజ్యోతి:** చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని దేశంపై జరిగిన దాడిగా పరిగణించాలని ఎమ్మార్పీఎస్ కమలాపూర్ ఇంచార్జ్ శనిగరపు రవీందర్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రవీందర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో సిజెఐ బిఆర్ గవాయ్ పై న్యాయవాది రాకేష్ కిషోర్ చేసిన దాడి దేశంపై చేసిన దాడిగా పరిగణించి అతనిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని, ఈ దాడి దళితుల మీద, రాజ్యాంగం మీద చేసిన దాడిగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 17న కమలాపూర్ ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. న్యాయవ్యవస్థ పైన, దళితుల పైన, రాజ్యాంగం పైన దాడులకు పాల్పడితే తీవ్రస్థాయిలో పరిణామాలు ఉంటాయని ఆగ్రహం



వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి జిల్లా నాయకులు నద్దునూరి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు కొయ్యడ రమేష్, విహెచ్పిఎస్ నాయకులు బోయిని సంపత్, పుల్ల శ్రీనివాస్, పుల్ల అద్భుతరావు, ఇంజపెల్లి రామస్వామి, అంకిళ్ల రాజమల్లు, పుల్ల హేమంత్, గాజుల సురేష్, అంబటి భూమయ్య, శనిగరపు ఆనందం, పల్లవేణి లక్ష్మీనారాయణ, మొగిలిచర్ల మధు, కుమ్మరి స్వామి, శనిగరపు జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్పై అవగాహన తప్పనిసరి

## అదనపు కలెక్టర్ గడ్డం నగేష్




**రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి అక్టోబర్ -15 (ప్రజా జ్యోతి):** సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసోసియేషన్)పై అందరికీ తప్పనిసరిగా అవగాహన ఉండాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు. సీపీఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ఈ నెల 13 వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలోని ఆడిటోరియంలో బుధవారం అన్ని శాఖల ఉన్నతాధికారులు, సిబ్బందికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్వయంగా సీపీఆర్ చేసి చూపించగా, ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగార్జున మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందరికీ సీపీఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడంజరుగుతుందని తెలిపారు. ఒక వ్యక్తికి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్టు అయిన పుడు వారికి సీపీఆర్చేసినట్లయితేప్రమాదం నుంచి కాపాడగలుగుతామన్నారు. ఇది లేకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయని, సీపీఆర్ ట్రైనింగ్ సడన్ కార్డియాక్ అరెస్టు అయినప్పుడు ప్రథమ చికిత్స అందించాలని పేర్కొన్నారు.కార్డియాక్ అరెస్టు అయిన వారి వివరాలు 108 అంబులెన్స్ కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడొచ్చని తెలిపారు. పలువురు ఉద్యోగులతో సీపీఆర్ విధానాన్ని తెలుసుకున్నారు. పలువురు ఉద్యోగుల అనుమానాలు నివృత్తి చేశారు.సీపీఆర్ అనేది సడన్ కార్డియాక్ అరెస్టు, స్పందనలో కీలకమైనదని, గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు, మెదడు ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడి వెంటనే సహాయం అందించకపోతే మెదడు దెబ్బతినడం లేదా మరణం నిమిషాల్లో సంభవిస్తుందని తెలిపారు అవగాహన కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత,వైద్యులు, జిల్లా అధికారులు, ఇతర శాఖల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోల్లో భారీ స్కాం, మరో ఇద్దరు అరెస్ట్




**శాయంపేట సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి :** ఈ ఏడాది రబీ పంట సీజన్ లో ఐకెపి సెంటర్ కొనుగోలు కేంద్రాల్లో జరిగిన భారీ స్కాం లో శాయంపేట పోలీస్ స్టేషన్లో కేసు క్రైమ్ నెంబర్ 196 /2025 లోని నిందితులలో మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ రంజిత్ రావు, ఎస్సై పరమేశ్వర్ తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట కాట్రపల్లి ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో జరిగిన భారీ స్కాం విషయంలో కొందరుపై కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసులో ప్రధాన నిందితుడు అయిన బెజ్జంకి శ్రీనివాస్ యొక్క సడ్డకుడు వడ్లూరి రాజేందర్ వరంగల్ కొత్త వాడకు చెందిన ప్రధాన నిందితుడు ఇతనికి సహకరించన శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన బండ లలిత వీరి ఇద్దరిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని తెలిపారు. వారి నుండి వారి యొక్క సెల్ ఫోన్ ను స్వాధీనపరచుకున్నట్టు తెలిపారు.

# వ్యక్తిని గాయపరచిన ఆరుగురు అరెస్ట్




**శాయంపేట సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:** మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో మంగళవారం భూ తగాదాల విషయంలో ఇరు వర్గాల మధ్య గొడవ జరిగింది. ఆ గొడవలో చందా సుధాకర్ తలకు బలమైన గాయం కావడంతో గాయపరిచిన వ్యక్తులపై అదేరోజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో సిఐ రంజిత్ రావు ఎస్సై పరమేశ్వర్ బుధవారం సుధాకర్ ను గాయపరిచిన వ్యక్తులు చందా ప్రశాంత్, చందా విజయ, ఆకుతోట జ్యోతి,ఆకుతోట పూర్ణ చందర్, చింతపట్ల రాజు, చింతపట్ల కిట్టు ను అరెస్ట్ చేసి పరకాల కోర్టుకు హాజరు పరిచినట్టు తెలిపారు.

# భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం నూతన మండల కమిటీ ఎంపిక

**మంథని మండల అధ్యక్షునిగా చింతకింది శంకర్**



**మంథని, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):** భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం అధ్యక్షునిగా చింతకింది శంకర్ ఎన్నికయ్యారు. భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం (బి.ఎన్.కే.ఎస్.ఎస్) శ్రీ గౌతమి తాపీ మేస్త్రీల సంఘం కార్యాలయంలో రాం నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి హాజరై నూతన మండల కమిటీని బుధవారం నియమించారు. మంథని మండల ఆధ్యక్షుని గా చింతకింది శంకర్, ఉపాధ్యక్షుని గా కాల్వ కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా జక్కుల ధర్మేందర్, సహాయ కార్యదర్శి గా మాడం సుదర్శన్, కోశాధికారి గా తాటి శేఖర్, కార్యవర్గ సభ్యులు గా మెరుగు రమేష్, ప్రయాకరరావు శ్రీనివాస్, పర్షవేన రమేష్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం నుంచి ఎస్ కే షరీఫ్, ఇటిక్యాల సుధాకర్, శంకర్, నాయకులు కనుకుంట్ల బాపు, మేదరి వెంకన్న, కార్మికులు పాల్గొన్నారు.